క్లుప్తంగా

29న అవార్డుల ప్రదానోత్సవం

నిజాంపేట్: విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ అవార్డులు–2023 ప్రదానం చేయనున్నారు. కూకట్‌పల్లి రామాలయం సమీపంలోని భారత్ వికాస్ పరిషత్ కార్యాలయ భవనంలో ఈనెల 29న మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని, వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు ఈ అవార్డులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వి.వి.లక్ష్మినారాయణ హాజరు కానున్నారు.

నేటితో చిత్తారమ్మ జాతర ముగింపు

ఆలయ చైర్మన్ కూన అంతయ్యగౌడ్



సుభాష్‌నగర్: గాజులరామారంలో వారం రోజుల నుంచి జరుగుతున్న శ్రీ చిత్తారమ్మదేవి జాతర నేటితో ముగియనుందని ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యగౌడ్ పేర్కొన్నారు. శనివారం ఉదయం 11గంటలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పాల్గొనాలని తెలిపారు. అందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని వెల్లడించారు.

అక్షరాభ్యాసం



సుభాష్‌నగర్: వసంత పంచమిని పురస్కరించుకుని గురువారం అమ్మవార్ల ఆలయాలు, పాఠశాలల్లో చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. గాజులరామారంలోని శ్రీనిధి గ్లోబల్ హైస్కూల్‌లో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసంలో పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు.

నివాళి



గోకరాజు రంగరాజు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న జంధ్యాల నారాయణమూర్తి

నిజాంపేట్: నిజాంపేట్‌లోని గోకరాజు రంగరాజు ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం కళాశాల వ్యవస్థాపకుడు గోకరాజు రంగరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ జంధ్యాల నారాయణమూర్తి ఆయన కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఎస్‌సీటీపీ ప్లాంట్ రెండో గేట్ ప్రారంభం



గేట్‌ను ప్రారంభిస్తున్న రాంకీ ఆపరేషనల్ హెడ్ వల్లూరి సత్య, జోనల్ హెడ్ రామకృష్ణారెడ్డి

జగద్గిరిగుట్ట: జగద్గిరిగుట్ట–హెచ్ఎంటీ పైపులైన్ రోడ్డులో రాంకీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌సీటీపీ ప్లాంట్ రెండో గేట్‌ను గురువారం ప్రారంభించారు. రాంకీ ఆపరేషనల్ హెడ్ వల్లూరి సత్య, జోనల్ హెడ్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై గేటును అందుబాటులోకి తెచ్చారు. ఒకే గేటు గుండా ఎంట్రీ, ఎగ్జిట్ ఉండటంతో భారీ వాహనాల వచ్చే సమయంలో చెత్త సేకరణ ఆటోలు రాకపోకలకు సాగించేందుకు ఇబ్బందికరంగా మారడంతో ఈ రెండో గేటును అందుబాటులోకి తీసుకువచ్చారు.

వండర్ బుక్ అవార్డుల ప్రదానోత్సవం



రంగారెడ్డినగర్: చింతల్ మాణిక్యనగర్‌కు చెందిన ఢిలీ వరల్డ్ స్కూల్ చైర్మన్ డాక్టర్ నల్లపాటి వెంకటేశ్వరరావు, ప్రెసిడెంట్ రాజేశ్వరిలు ఇంటర్నేషనల్ వండర్ బుక్ అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఒకేరోజు పర్యావరణ పరిరక్షణలో భాగంగా 17,789 విత్తన జెండాలను పంపిణీ చేశారు. అందుకు గాను వండర్ బుక్ అవార్డ్స్ ప్రతినిధి బింగి నరేందర్‌గౌడ్ వారికి అవార్డును అందజేశారు.



అంజయ్యనగర్ రిటైల్ కూరగాయల మార్కెట్‌లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మక్కాల సత్యనారాయణ



అంజయ్యనగర్‌లో త్రివర్ణ పతాకాలతో చిన్నారులు, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యుడు కన్నె ప్రకాశ్





కేపీహెచ్‌బీకాలనీలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించి... సీతారామరాజు విగ్రహం వద్ద జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

మువ్వన్నెల జెండా రెపరెపలు

గణతంత్ర దినోత్సవం ఆదివారం కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో ఘనంగా జరిగింది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. ఈ సందర్భంగా జాతీయ గీతాన్ని ఆలపించి భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



కూకట్‌పల్లి ఏసీపీ కార్యాలయంలో జెండావిష్కరణలో ఏసీపీ చంద్రశేఖర్, పోలీసులు



ఓల్డ్ బోయిన్‌పల్లిలో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో.. జెడ్‌సీ వి.మమత, అధికారులు



హస్మత్‌పేట అంబేద్కర్ విగ్రహం వద్ద..



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయం వద్ద జెండాను ఎగురవేస్తున్న బీజేపీ నాయకులు



బాలానగర్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న టీపీసీసీ సభ్యుడు డా. సత్యం శ్రీరంగం



హైదర్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద.. కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



కూకట్‌పల్లిలో జెండాను ఎగురవేస్తున్న కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు



ప్రకాష్‌నగర్‌లో జరిగిన జెండావిష్కరణలో వైఎస్ఆర్‌టీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజీవరావు



వివేకానందనగర్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



జెండా ఎగురవేస్తున్న బీజేపీ సీనియర్ నాయకుడు కె.నరేష్



కూకట్‌పల్లిలో జెండాను ఎగురవేస్తున్న గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



జెండాను ఎగురవేస్తున్న ఆల్విన్‌కాలనీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



భరత్‌నగర్‌కాలనీలో గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్



జాతీయ జెండాకు వందనం చేస్తున్న బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి



జెండాను ఎగురవేస్తున్న అల్లాపూర్ కార్పొరేటర్ సబిహా బేగం



జెండావిష్కరిస్తున్న మూసాపేట తూము శ్రావణ్‌కుమార్



పంచశీల పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న ఉపాధ్యాయులు



కేపీహెచ్‌బీకాలనీలో ఎమ్మెల్యే మాధవరంతో బాలాజీనగర్ కార్పొరేటర్ శిరీష



గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న అక్షర పాఠశాల విద్యార్థులు

కాలభైరవస్వామి పునఃప్రతిష్ఠాపన మహోత్సవం





కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి ఆలయ ప్రాంగణంలో శ్రీకాలభైరవ స్వామి పునఃప్రతిష్ఠాపన మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. పూజలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గొట్టిముక్కల పద్మారావు, కుర్మయ్యగారి కొండల రావు ప్రత్యేక అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

బీజేపీలోకి భారీగా చేరికలు



బండి సంజయ్, విజయశాంతి సమక్షంలో బీజేపీలో చేరుతున్న నాయకులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువ నాయకులు వడ్డేపల్లి శరణ్, కూకట్‌పల్లిరెడ్డి సంఘం అధ్యక్షుడు సాదు ప్రతాప్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు ఎద్దుల సునీల్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి నేతృత్వంలో గురువారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డిల సమక్షంలో వివిధ డివిజన్‌లకు చెందిన వారు బీజేపీ పార్టీలో భారీగా చేరారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ దుర్మార్గపు నియంతృత్వపు నిరంకుశ పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయటమే ధ్యేయంగా బీజేపీలో చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఓడించి బీజేపీని గెలిపించే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలి

బీజేపీ నాయకుల వినతి



భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహననగర్ చిల్డ్రన్స్ పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని హైదర్‌నగర్ డివిజన్ బీజేపీ నాయకులు బుధవారం కూకట్‌పల్లి డిప్యూటీ కమిషనర్ రవీందర్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో పార్కులో కనీస వసతులు లేకపోవటంతో వృద్ధులు, చిన్నారులు పార్కుకు వచ్చేందుకు ఉత్సాహం చూపటం లేదన్నారు. మౌలిక వసతులు కల్పించినట్లయితే కాలనీ వాసులు ఎంతో మంది పార్కుకు వచ్చి సేద తీరేందుకు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నవీన్‌గౌడ్, కృష్ణం రాజు, బాలాజీ కృష్ణ, పృథ్వీ, విజయ్, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

దేవిస్థాన హోమ్స్‌లో ఆధునీకరన పరికరాలతో జిమ్

కూకట్‌పల్లి: మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి పలు అపార్టుమెంట్‌లలో జిమ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఈ కోవలోనే కూకట్‌పల్లిలోని దేవిస్థాన హోమ్స్‌లో గురువారం జిమ్ పరికరాలకు పూజా కార్యక్రమం అనంతరం జిమ్ ప్రారంభించారు. ఈ జిమ్‌లో మహిళలకు, చిన్నారులకు ఆధునీకరమైన జిమ్ పరికరాలను ఏర్పాటు చేసినట్లు దేవిస్థాన హోమ్స్ నిర్వాహకులు పేర్కొన్నారు.

కల్యాణం... కమనీయం

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్‌హిల్స్ కాలనీలోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో అష్టాదశ బ్రహ్మోత్సవాలు కనుల పండువగా జరుగుతున్నాయి. గురువారం దివ్య తిరుకల్యాణ మహోత్సవాన్ని వేదపండితుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలనంతరం స్వామి వారి కల్యాణాన్ని తిలకించారు. ఈ వేడుకకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.



అధిక ధరకు మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

భాగ్యనగర్‌కాలనీ: ఎక్సైజ్ నిబంధలనకు విరుద్ధంగా మద్యం విక్రయిస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదైన సంఘటన కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్‌పల్లి రామాలయం రోడ్డులో నివాసముంటున్న గోంద్యాల శ్రీశైలం (46) కొద్ది రోజులుగా వైన్ షాపుల నుంచి మద్యం కొనుగోలు చేసి ఇంటికి తీసుకువచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడు. ఈ క్రమంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా మద్యం షాపులు మూసివేయటంతో ఒక్కరోజులోనే ఎక్కువ సంపాదించాలనే ఆశతో మద్యం సీసాలు తీసుకువచ్చి విక్రయిస్తు సొమ్ము చేసుకుంటున్నాడు. సమాచారం అందుకున్న కూకట్‌పల్లి పోలీసులు బెల్ట్ షాపుపై దాడి చేసి అతడి వద్ద నుంచి 26 బీర్లు, 4 క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.